




# విభారె
## తెలుగు దినపత్రిక
## VIBHARE TELUGU DAILY







PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి శనివారం 28-10-2023 సంపుటి: 06 సంచిక: 54 పేజీలు: 8 వెల: రూ 3-00


# 2014లోనే కాలం చెల్లిన ఫోన్లను వదిలేశారు: ప్రధాని మోదీ వ్యంగ్యాస్త్రాలు



న్యూఢిల్లీ: కాలం చెల్లిన ఫోన్లు అంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కాంగ్రెస్‌పై వ్యంగ్య బాణాలతో విరుచుకుపడ్డారు. హ్యాంగ్ అయిన కాంగ్రెస్‌ను ప్రజలు ఏనాడో వదిలేశారంటూ విమర్శలు గుప్పించారు. ఇండియా మొబైల్ కాంగ్రెస్ ఏడో ఎడిషన్‌ను ప్రధాని మోదీ శుక్రవారం ప్రారంభించారు. 2014 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని భారీ మెజార్టీతో గెలిపించి కాలం చెల్లిన ఫోన్‌లను ప్రజలు వదులుకోవడానికి ఎంచుకున్నారని ప్రధాని మోదీ విమర్శించారు. రీస్టార్ట్ చేసినా, బ్యాటరీకి ఛార్జ్ చేసినా చివరకు బ్యాటరీ మార్చినా అవి పనిచేయవు. ఎందుకంటే అవి కాలం చెల్లిన ఫోన్లు. స్తంభించిన స్క్రీన్‌లు, పనిచేయని పాత ఫోన్‌ల మాదిరిగానే పది పన్నెండేళ్ల క్రితమే కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం హ్యాంగ్ అయిపోయింది. అందుకే ప్రజలు మార్పు కోరు కున్నారంటూ వ్యాఖ్యానించారు. అఖండ మెజారిటీతో దేశానికి సేవ చేయడానికి తమకు అవకాశం ఇచ్చారన్నారు. 2014 కేవలం ఒక సంఖ్య మాత్రమే కాదు, మార్పునకు సంకేతమంటూ కాంగ్రెస్‌పై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఈ సందర్భంగా సాంకేతిక రంగంలో భారత్ సాధించిన విజయాలను ప్రధాని గుర్తుచేశారు. రాబోయే కాలం పూర్తిగా భిన్నంగా ఉండబోతోంది. మన యువ తరం దేశ భవిష్యత్తును, సాంకేతికతను ముందుండి నడిపించడంపై సంతోషం ప్రకటించారు. యాపిల్, గూగుల్ లాంటి దిగ్గజ కంపెనీలు కంపెనీలు భారత దేశానికి క్యూ కడుతున్నాయంటూ కొన్ని గణాంకాలను విడుదల చేశారు. అలాగే గూగుల్ మేడిన్ ఇండియా పిక్సెల్ ఫోన్‌ను ప్రకటించిన సంగతిని గుర్తు చేశారు. ఇంకా శాంసంగ్ ఫోల్డ్ 5 మొబైల్ ఫోన్ , యాపిల్ ఐఫోన్ 15 భారతదేశంలోనే తయారవుతోందని,ప్రపం చమంతా మేడ్ ఇన్ ఇండియా ఫోన్లను ఉపయోగిస్తుండటం గర్వంగా ఉందని మోదీ కొనియాడారు. మొబైల్ బ్రాడ్‌బ్యాండ్ స్పీడ్‌లో భారత్ గత 11వ ర్యాంక్ నుండి 43వ స్థానానికి చేరుకుందని ప్రధాని వెల్లడించారు. 2014కి ముందు, భారతదేశంలో దాదాపు 100 స్టార్టప్‌లు ఉన్నాయి, అయితే ఈ సంఖ్య ఇప్పుడు లక్షకు చేరిందని ప్రకటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను కూడా ప్రధాని మోదీ సందర్శించారు. ఇండియా మొబైల్ కాంగ్రెస్ 2023లో రిలయన్స్ జియో ప్రధాని నరేంద్ర మోదీ సమక్షంలో జియో స్పేస్‌ఫైబర్ భారతదేశపు తొలి ఉపగ్రహ ఆధారిత గిగాఫైబర్ సేవను ప్రదర్శించింది. భారతీ ఎయిర్‌టెల్ వ్యవస్థాపకుడు సునీల్ భారతీ మిట్టల్, పారిశ్రామికవేత్త, అధినేత ముఖేష్ అంబానీ కుమారుడు ఆకాష్ అంబానీ కొత్త టెక్నాలజీపై మోదీతో ముచ్చటించారు.

# ఏసిబి కోర్టు న్యాయమూర్తికి చంద్రబాబు లేఖ

అమరావతి: స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్ట్ అయి రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఏసిబి కోర్టు న్యాయమూర్తికి లేఖ రాశారు. చంద్రబాబు జైలు అధికారుల ద్వారా ఏసిబి న్యాయమూర్తికి లేఖ పంపారు. ఈనెల 25న న్యాయమూర్తికి టిడిపి అధినేత లేఖ రాశారు. తన భద్రత, ఆరోగ్యంపై అనుమానాలు, ఆందోళనలు వ్యక్తం చేస్తూ చంద్రబాబు మూడు పేజీల లేఖ రాశారు."నాకు జెడ్ ప్లస్ భద్రత ఉంది. నేను జైలుకు రాగానే అనధికారికంగా నా ఫొటోలు, వీడియోలు తీశారు. ఈ దృశ్యాలను స్వయంగా పోలీసులే లీక్ చేశారు. నా ప్రతిష్టను దెబ్బతీసేందుకు ఈ తరహా వీడియో ఫుటేజీని విడుదల చేశారు. వామపక్ష తీవ్రవాదులు నన్ను చంపేందుకు కుట్ర పన్నుతున్నారు. ఈ మేరకు తూర్పుగోదావరి జిల్లా ఎస్పీకి లేఖ కూడా పంపారు. ఆ లేఖపై ఇప్పటి వరకు పోలీసు అధికారులు ఎలాంటి విచారణ చేపట్టలేదు" అంటూ చంద్రబాబు లేఖలో పేర్కొన్నారు.రాజమండ్రి సెంట్రల్ జైలులో తన భద్రత గురించి కూడా చంద్రబాబు లేఖలో ప్రస్తావించారు. ఎస్ కోటకు చెందిన ఓ నిందితుడు జైలులో పెన్ కెమెరాతో విజువల్స్ తీస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. తన కదలికల కోసం జైలుపై అనధికార డ్రోన్లు ఎగురవేస్తున్నారు. ప్రభుత్వంలోని వ్యక్తులు ఈ డ్రోన్‌లను ఎగురవేశారని భావిస్తున్నానని వాపోయారు. డ్రోన్లు ఎగిరే విషయంలో కూడా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని చంద్రబాబు ఆరోపించారు.అక్టోబర్ 6వ తేదీన తన కుటుంబ సభ్యులు కలవడానికి వచ్చినప్పుడు సెంట్రల్ జైలు ప్రధాన గేటు వద్ద మరో డ్రోన్ ఎగురవేశారన్న చంద్రబాబు తన భద్రత మాత్రమే కాదు, తన కుటుంబ [illegible] ప్రమాదంలో పడ్డారని ఆందోళన చెందుతున్నానని పేర్కొన్నారు. నాలుగున్నరేళ్ల కాలంలో [illegible] న్న వ్యక్తులు నాపై వివిధ సందర్భాల్లో దాడి చేశారు. జైలు ఆవరణలో గార్డెనింగ్ చేస్తున్న [illegible] గంజాయి ప్యాకెట్లు విసురుతున్నారని చంద్రబాబు లేఖలో పేర్కొన్నారు.



# స్పందన విజ్ఞప్తులను సత్వరమే పరిష్కరించండి

## జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్



----విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 27 :-జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన విజ్ఞప్తులపై తక్షణమే స్పందించి నిర్ణీత కాలపరిమితిలోగా పరిష్కార మార్గాలు చూపాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం దొర్నిపాడు మండల కేంద్రంలోని గ్రామ సచివాలయ ఆవరణలో మండల స్థాయి జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులను జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్, జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్‌ఓ పుల్లయ్య ఇతర జిల్లాధికారులు దరఖాస్తుదారుల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ శాసనసభ్యులు బ్రిజేంద్రనాథ్ రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ స్పందన విజ్ఞప్తులపై ప్రత్యేక దృష్టి సారించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. ఏ ఒక్క దరఖాస్తు బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లకుండా క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వచ్చిన 33 పేషంట్లను రిఫెరల్ హాస్పటల్లోకి తరలించి ఆరోగ్యశ్రీ పరిధిలోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత వైద్యాధికారులను కలెక్టర్ ఆదేశించారు పెండింగ్లో ఉన్న గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వేను వెంటనే పూర్తి చేయాలని డిఈఓను ఆదేశించారు. రీఓపెన్ అయిన కేసులను వెంటనే క్లియర్ చేయాలన్నారు. ప్రతిరోజు సచివాలయాల్లో 3 నుండి 5 గంటల వరకు స్పందన కార్యక్రమాన్ని నిర్వహించడంతోపాటు మండల స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసుకొని సమస్యల పరిష్కారంపై చర్యలు తీసుకోవాలన్నారు. స్పందనలు సూచించిన మూడు రిజిస్టర్లను తప్పక నిర్వహించాలని కలెక్టర్ సచివాల సిబ్బందిని ఆదేశించారు. మండల స్థాయిలో వచ్చిన ప్రజా ఫిర్యాదులపై సంబంధిత అధికారులు పూర్తిస్థాయి దృష్టి సారించి నిర్ణీత కాల వ్యవధిలో గా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.మండల స్థాయి స్పందనలో వచ్చిన కొన్ని వినతులు 1) దోర్నిపాడు మండలం చాకరాజువేముల గ్రామ నివాసితురాలు లక్ష్మీదేవి తాను నిర్మించుకున్న ఇంటికి హౌసింగ్ బిల్లు పడడం లేదని నంద్యాల హౌసింగ్ అధికారిని కలిస్తే సంబంధిత బిల్లుల మంజూరుకు సిఫార్సు చేశారు కాని ఇంతవరకు బిల్డింగ్ డబ్బులు అకౌంట్ లో జమ కాలేదని నాపై దయవుంచి నాకు బిల్డింగ్ డబ్బులు వచ్చేలా చేయుదురని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తును సమర్పించుకున్నారు. ×2) దోర్నిపాడు మండల కేంద్రానికి చెందిన పారిశుధ్య కార్మికులకు ఎనిమిది నెలల నుండి జీతాలు రావటం లేదని కుటుంబ పోషణ చాలా భారంగా ఉంది కావున మాపై దయవుంచి మా సమస్యను పరిష్కరించాలని కోరుతూ పారిశుధ్య సిబ్బంది జిల్లా కలెక్టర్ కు దరఖాస్తును సమర్పించుకున్నారు.

# నగరాలు, పట్టణాల్లో రోడ్లపై దృష్టిపెట్టాలి: సీఎం జగన్ ఆదేశం



అమరావతి: పురపాలక, పట్టణాభివృద్ధి శాఖపై తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం సమీక్ష చేపట్టారు. ఈ సమావేశంలో మంత్రి ఆదిమూలపు సురేష్, సీఎస్ కేఎస్ జవహర్ రెడ్డి, స్పెషల్ సీఎస్ వై శ్రీలక్ష్మి, ఆర్థికశాఖ కార్యదర్శి ఎన్ గుల్జార్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ పి. కోటేశ్వరరావు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ గంధం చంద్రుడు, విజయవాడ మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, అర్బన్ రీ సర్వే ప్రాజెక్టు స్పెషల్ ఆఫీసర్ బి సుబ్బారావు, టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ ఆర్ జె విద్యుల్లత, ఏపీజీబీసీఎల్ ఎండీ బి రాజశేఖరరెడ్డి, మెప్మా ఎండీ విజయలక్ష్మి ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. విశాఖపట్నం, విజయవాడ, కాకినాడ, రాజమండ్రి, కర్నూలు, కడప, తిరుపతి, గుంటూరు సహా వివిధ కార్పొరేషన్లలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, చేపట్టనున్న ప్రాజెక్టులపై సీఎం జగన్ సమగ్రంగా సమీక్షించారు. వర్షాకాలం ముగిసి పనుల సీజన్ మళ్లీ మొదలైనందున నగరాలు, పట్టణాల్లో రోడ్లపై దృష్టిపెట్టాలి. త్వరగా రోడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి. నీటి సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధపెట్టాలి. సముద్రతీరం వెంబడి వస్తున్న పరిశ్రమలు సముద్రపు నీటినే డీ శాలినేషన్ చేసి వినియోగించేలా చూడాలి. విశాఖ నగరంలో రోడ్ల విస్తరణ, ట్రాఫిక్ నిర్వహణ మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. భవిష్యత్తులో జనాభా పెరుగుతున్నందున పౌరులకు అసౌకర్యం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలి. ముడసర్లోవ పార్క్ అభివృద్ధి, ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో కమర్షియల్ కాంప్లెక్స్, మల్టీ లెవల్ కారు పార్కింగ్, భీమిలి, గాజువాక, అనకాపల్లిలో స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలి. విజయవాడలో అంబేద్కర్ స్మృతివనం పనులను వేగతవంతం చేయాలి. కన్వెన్షన్ సెంటర్, గ్రీనరీ పనులను వేగవంతం చేయాలి. విమానాశ్రయానికి వెళ్లే మార్గం వెంబడి సుందరీకరణ, ఇతర పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలి. కృష్ణానది వెంబడి నిర్మించిన రక్షణగోడ వద్ద సుందరీకరణ చేపట్టాలి. జగనన్న కాలనీల్లో కూడా నీటి సంరక్షణపై దృష్టి పెట్టాలి. ఫ్లోటింగ్ సోలార్ ప్యానెల్స్, ఎస్‌టీపీల నిర్వహణ, పారిశుద్ధ్యం కోసం తెస్తున్న అత్యాధునిక యంత్రాలను సద్వినియోగం చేయాలన్నారు.

# 'ప్రతీ వ్యక్తికి సంక్షేమాన్ని చేరువ చేసిన వ్యక్తి సీఎం జగన్'



నరసాపురం: పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం మొగల్తూరు సెంటర్‌లో వైఎస్సార్‌సీపీ బస్సు యాత్ర ప్రారంభమైంది. మొగల్తూరు నుంచి రామన్నపాలెం, ఎల్‌బీ చర్ల మీదుగా యాత్ర నరసాపురం చేరుకుంది. సాయంత్రం ఆరు గంటలకు నరసాపురంలోని ప్రకాశం రోడ్డు రామాలయం సెంటర్‌లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, నేతలు పాల్గొన్నారు. మరోవైపు, బస్సు యాత్ర సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ ప్రసాద్ రాజు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సామాజిక సాధికార యాత్రకు శ్రీకారం చుట్టాము. 175 నియోజకవర్గాల్లో యాత్ర జరుగుతుంది. నరసాపురం నియోజకవర్గంలో ఈ యాత్ర మొగల్తూరు నుంచి ప్రారంభిస్తున్నాము. సీఎం జగన్ నాలుగున్నర సంవత్సరాల పాలన, సాధికారత ప్రజలకు వివరించనున్నాము అని తెలిపారు. మంత్రి శ్రీదిరి అప్పలరాజు మాట్లాడుతూ.. సామాజిక సాధికారత యాత్ర నరసాపురం నియోజవర్గంలో ప్రారంభం అవుతుంది. 17 కిలోమీటర్ల మేర యాత్ర సాగి పట్టణంలో బహిరంగ సభ వరకు చేరుకుంటుంది. ప్రతిపక్షాలు యాత్ర ఎందుకు అంటున్నాయి. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అయినా మా గొంతు మా పాత్ర ప్రభుత్వాల్లో లేదే అని ఆవేదన చెందుతున్నారు. సీఎం జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత అన్ని సామాజిక వర్గాలను గుర్తించారు. ప్రతీ సామాజిక వర్గానికి ప్రత్యేక గుర్తింపు ఇచ్చి అండగా నిలిచారు. ప్రతీ సామాజిక వర్గానికి ఒక ప్రతినిధి ఉండాలని వివిధ కార్పొరేషన్ల లోనూ ప్రభుత్వ పదవుల్లోనూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు సమపాళ్లలో ప్రాతినిధ్యం కల్పించారు. దీనిపై కూడా చంద్రబాబు తొత్తులు విమర్శలు చేస్తున్నారు. చంద్రబాబు కేబినెట్‌లోకి ఒక్క మైనార్టీకి కూడా తీసుకోలేదు. బీసీలకు సమన్యాయం జరిగిందా అని ఏ రోజైనా యనమల రామకృష్ణుడు అడిగారా?. బీసీలకు ఆత్మగౌరవం కల్పించిన నాయకుడు ముఖ్యమంత్రి జగన్. దళితులు తలెత్తుకుని జీవించేలా.. గిరిజనులు గర్వపడేలా చేసిన నాయకుడు సీఎం జగన్. ఏ పేదవాడు కూడా కష్టాల్లో ఉండకూడదని ప్రతీ కుటుంబం తన కుటుంబంగా భావించిన వ్యక్తి సీఎం జగన్. బహుజన భావజాలంతో పేదలకు సంక్షేమ పాలన అందిస్తున్నారు. గొప్ప భావజాలంతో ఉన్న ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి జగన్. జనహోరును తలపించేలా బస్సుయాత్రకు ప్రజల నుండి మంచి స్పందన వస్తోంది. మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ.. బహిరంగ సభతో ఈ యాత్ర జరగటం సంతోషదాయకం. 53 నెలల పరిపాలన కాలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు సామాజిక విప్లవకారులుగా మారారు. సమాజంలో ఉన్న అట్టడుగు వర్గాల జీవితాల్లో మార్పు కోసం సీఎం జగన్ కృషి చేశారు. పాదయాత్ర ఒక తపస్సు లాగా చేసిన వ్యక్తి ముఖ్యమంత్రి జగన్. రాష్ట్రంలో ఉన్న మూడు ప్రాంతాల్లో సామాజిక సాధికారత యాత్రకు ఉవ్వెత్తున ప్రజల నుండి స్పందన వస్తోంది. జగనన్న వెంట ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు ఉన్నారు. బీసీల కోసం ఏర్పడ్డ ప్రభుత్వం ఇది. బీసీల కోసం ఇంతలా ఆలోచించిన నాయకుడు భవిష్యత్తులో కూడా రాడు. పదనాలుగేళు సీఎంగా ఉన్న చంద్రబాబు సైతం బీసీల కోసం ఏమీ చేయలేదు. తొమ్మిదేళ్లు బీసీలను అణగదొక్కాడు. కడుపులో బిడ్డ నుంచి పండు ముసలి వరకు పథకాలు చేరుస్తున్న వ్యక్తి సీఎం జగన్. 2019లోనే ప్రజలు నారాసురుడుని వధించారు. నారా భువనేశ్వరి నిజాన్ని గెలిపించండి అంటున్నారు. ఎవరో ఏదో స్క్రిప్ట్ రాసిస్తే అది పట్టుకుని తిరుగుతున్నారు. పశ్చిమగోదావరి జిల్లా దద్దరిల్లేలా మన బిడ్డల భవిష్యత్తు జగన్ ద్వారా సాధ్యమని అందరూ తెలుసుకోవాలి. నాడు సామాజిక న్యాయం ఎండమావి.. నేడు సామాజిక న్యాయం నిండుకుండ. ఎమ్మెల్సీ పోతుల సునీత మాట్లాడుతూ.. కొన్ని దశాబ్దాలుగా ఎంతోమంది సాంఘిక అసమానతలకు గురయ్యారు. మంచి విద్య, వైద్యం, ఉండటానికి ఇల్లు, తిండి లేవు. సీఎం జగన్ పరిపాలన చేపట్టాక నూతన ఒరవడితో సమసమాజస్థాపనకు కృషి చేశారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగంలో సీఎం జగన్ విప్లవాత్మ మార్పులు తీసుకొచ్చారు. ప్రతీ వ్యక్తికి సంక్షేమాన్ని చేరువ చేశారు. చంద్రబాబు ఆయన దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్, ఈనాడు, ఏబీఎన్ పనికట్టుకుని జగనన్న చేసిన మంచిని చూసి ఓర్వలేక పోతున్నారు.

# ఐపిఎస్ పాసింగ్ ఔట్ పరేడ్‌ను సమీక్షించిన అమిత్ షా

హైదరాబాద్: తెలంగాణలోని హైదరాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీ లో 75వ బ్యాచ్ ఇండియన్ పోలీస్ సర్వీస్ ప్రొబేషనర్ల పాసింగ్-అవుట్ పరేడ్‌ను శుక్రవారం కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమీక్షించారు. ఈరోజు ఇక్కడ సెరిమోనియల్ మార్చ్ తర్వాత హోంమంత్రి ప్రొబేషనర్లను ఉద్దేశించి ప్రసంగించారు. 155 మంది ఐపీఎస్ ఆఫీసర్ ట్రైనీలు, 20 మంది ఫారిన్ ఆఫీసర్ ట్రైనీలు సహా మొత్తం 175 మంది ఆఫీసర్ ట్రైనీలు ఈ పరేడ్‌లో పాల్గొంటున్నారని అకాడెమీ డైరెక్టర్ అమిత్ గార్గ్ బుధవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. 32 మంది మహిళా ఐపీఎస్ ఆఫీసర్ ట్రైనీలు సహా 155 మంది ఐపీఎస్ ఆఫీసర్ ట్రైనీలు ఉన్నారని ఆయన తెలిపారు. ఫారిన్ ఆఫీసర్ ట్రైనీలలో ఆరుగురు భూటాన్, ఐదుగురు మాల్దీవులు, ఐదుగురు నేపాల్, నలుగురు మారిషస్ పోలీసులున్నారని ఆయన తెలిపారు.



# సంపాదకీయం

శనివారం 28-10-2023

## సంక్షేమ పథకాలపైనే ఆశలు

అధిక ధరల ధాటికి ప్రజానీకం విలవిలలాడటం సహజం. కొన్ని సంవత్సరాలుగా దేశ ప్రజలు ఎదుర్కొంటున్న దుస్థితి ఇది. అయితే, అధిక ధరల అంశంపై ఎన్నికల వేళ ప్రజానీకం ఎలా స్పందిస్తారన్నదే ఆసక్తిదాయకం. ఈ ఏడాది మే నెలలో జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు అధిక ధరల అంశం కూడా కారణమన్న సంగతి తెలిసిందే. గ్యాస్ సిలిండర్ ధర ఆ రాష్ట్ర ఎన్నికల్లో తీవ్ర ప్రభావం చూపింది. ఇదొక్కటే కాదు, దేశ చరిత్రలో ఇటువంటి ఉదాహరణలు చాలానే ఉన్నాయి. ఉల్లిపాయ ధరలు చుక్కలు దాటడంతో 1998 ఎన్నికల్లో అప్పటి బిజెపి ప్రభుత్వం గద్దెదిగాల్సి వచ్చింది. తాజాగా ఐదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికలు జరుగుతుండటంతో ప్రజలను పీల్చిపిప్పి చేస్తున్న ద్రవ్యోల్బణం అంశం మరోసారి చర్చనీయాంశంగా మారింది. అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తెలంగాణ, రాజస్థాన్, మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, మిజోరంలలో ఒక్కో రాష్ట్రంలో ఒక్కో రకంగా ద్రవ్యోల్బణం ఉంది. కేంద్ర ప్రభుత్వ విధానాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న విధానాలు కూడా దీనికి కారణం. సెప్టెంబరు నెల గణాంకాల ప్రకారం చత్తీస్‌గఢ్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 1.98 శాతంగా నమోదైంది. ఎన్నికలు జరగనున్న ఐదు రాష్ట్రాల్లో ఇదే అత్యల్పం. మధ్యప్రదేశ్‌లో 3.67 శాతంగా తెలంగాణలో 5.97 శాతంగా, రాజస్థాన్‌లో 6.53 శాతంగా ద్రవ్యోల్బణం నమోదైంది. మిజోరం గణాంకాలు అందుబాటులో లేవు. ఇండియన్ కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ (సిపిఐ) ఆధారిత గణాంకాల ప్రకారం దేశ వ్యాప్తంగా ద్రవ్యోల్బణం 5.02 శాతానికి తగ్గింది. ఇటీవల కాలంలో ఇలా ద్రవ్యోల్బణం తగ్గడం ఇది వరుసగా రెండవసారి. కొన్ని నెలల క్రితం వరకు చుక్కలు దాటి పరుగులు తీసిన ఆహార ధాన్యాల ధరలు కొద్ది మేరకు తగ్గుముఖం పట్టడం దీనికి ఒక కారణం. అయినా, ఎన్నికలు జరుగుతున్న తెలంగాణ, రాజస్థాన్‌లలో ద్రవ్యోల్బణం దేశవ్యాప్త సగటుకన్నా ఎక్కువగానే నమోదుకావడం గమనార్హం. వినియోగ విధానాలను బట్టి ద్రవ్యోల్బణం ఒక్కో రాష్ట్రంలో ఒక్కో రకంగా నమోదవుతుంది. రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు, సరుకుల సరఫరా, డిమాండ్, మౌలిక సదుపాయాలు తదితర అంశాలు కూడా దీనిలో కీలకం. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా తక్కువ ధరకు సరుకులు సరఫరా చేసే రాష్ట్రాల్లోనూ ద్రవ్యోల్బణం తక్కువగానే నమోదు అవుతుంది. ధరలు ఎక్కువగా ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అధిక సబ్సిడీలను ఇస్తే ప్రజలకు ఆ మేరకు ఉపశమనం లభిస్తుంది. అందువల్ల ఆ రాష్ట్రంలో ద్రవ్యోల్బణం తక్కువగానే నమోదవుతుంది. అధిక సబ్సిడీలు ఇచ్చే రాష్ట్రాల్లో తక్కువ ద్రవ్యోల్బణం తక్కువగా ఉండటానికి ఇదే కారణం. పెట్రోలియం ఉత్పత్తులపై అధిక పన్నులు విధించే రాష్ట్రాల్లో ద్రవ్యోల్బణం ఎక్కువగా ఉంటుంది. సరుకుల రవాణాతోపాటు, ప్రజా రవాణా వ్యవస్థ కూడా పెట్రో ధరలతో ముడిపడి ఉండటమే దీనికి కారణం. తాజాగా ఎన్నికలు జరుగుతున్న ఐదు రాష్ట్రాల్లో రాజస్థాన్, తెలంగాణ రాష్ట్రాల్లోనే అధిక ద్రవ్యోల్బణం నమోదైంది. రాజస్థాన్‌లో 6.53 శాతం, తెలంగాణలో 5.97 శాతంగా సెప్టెంబరు నెలలో ద్రవ్యోల్బణం ఉంది. ఈ రెండు రాష్ట్రాల ఆదాయంలో వ్యవసాయ ఉత్పత్తులే కీలకం కావడం గమనార్హం. అయినప్పటికీ పప్పు ధాన్యాలను ఇతర రాష్ట్రాల నుండి అధిక ధరలకు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి రెండు రాష్ట్రాల్లోనూ నెలకొంది. దీనితో పాటు పెట్రో ఉత్పత్తులపై ఈ రెండు రాష్ట్రాలు అధిక పన్నులు వసూలు చేయడంతో రవాణా భారంగా మారింది. ఫలితంగా ద్రవ్యోల్బణం భారీగా పెరిగింది. కులం, మతం, అధికార పార్టీపై వ్యతిరేకత, నగదు పంపిణీ వంటి అంశాలు కూడా ఓటర్లను ప్రభావితం చేస్తున్నప్పటికీ అధిక ధరల ప్రభావం కూడా ఎన్నికల ఫలితాలపై గణనీయంగా ఉంటోంది. దీనిని దృష్టిలో ఉంచుకునే కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఉచిత బియ్యం, ఉచిత విద్యుత్, మహిళలకు నెలవారి ఆర్థిక సాయం వంటి పథకాలను ప్రకటించింది. ఎన్నికల్లో ఆ పార్టీ సాధించిన విజయం వెనుక ఈ పథకాల ప్రభావం గణనీయంగా ఉందని పరిశీలకులు భావిస్తున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకునే తాజాగా జరుగుతున్న ఐదు రాష్ట్రాల ఎన్నికల్లోనూ బరిలో ఉన్న పార్టీలు పోటాపోటీగా పథకాలను ప్రకటిస్తున్నాయి. ఓటర్లు ఎటువైపు మొగ్గుతారో వేచి చూడాల్సి ఉంది. నెలకొంది. దీనితో పాటు పెట్రో ఉత్పత్తులపై ఈ రెండు రాష్ట్రాలు అధిక పన్నులు వసూలు చేయడంతో రవాణా భారంగా మారింది. ఫలితంగా ద్రవ్యోల్బణం భారీగా పెరిగింది.

## ఆరోగ్య సురక్షలో పేదలకు మెరుగైన వైద్యం : ఎమ్మెల్సీ ఇషాక్ బాషా



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 27 :-ఆరోగ్య సురక్షలో పేద ప్రజలకు మెరుగైన వైద్యం లభిస్తుందని ఎమ్మెల్సీ ఇషాక్ బాషా పేర్కొన్నారు. శుక్రవారం నంద్యాల పట్టణం ఆత్మకూరు బస్టాండ్ వద్ద ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును ఎమ్మెల్సీ ఇషాక్ బాషాతో పాటు మునిసిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి , 3వ వార్డు కౌన్సిలర్ సమద్, మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ఏర్పాటుచేసిన ఐసిడిఎస్ శిబిరం, హెల్ప్ డెస్క్ స్పాట్ రిజిస్ట్రేషన్, కేస్ షీట్ కౌంటర్, ల్యాబ్ టెస్టింగ్ కౌంటర్, మందులు పంపిణీ కౌంటర్లను పరిశీలించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరాతీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల ఆరోగ్యానికి భద్రత కల్పించి, ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యంతో అందించాలనే సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కుటుంబ సభ్యులకు అవసరమైన ఏడు రకాల వైద్య పరీక్షలు చేసి వారి ఆరోగ్య సమస్యలను గుర్తించి ఒక్క రూపాయి ఖర్చు లేకుండా వైద్య సేవలు, మందులు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కోఆప్షన్ సభ్యులు పడకండ్ల సుబ్రహ్మణ్యం, 4వ వార్డు కౌన్సిలర్ తబ్రెజ్, మునిసిపల్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే తమ ప్రభుత్వ ధ్యేయం.

**– నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి**



ఎమ్మిగనూరు అక్టోబర్ 27 విభారె న్యూస్.కులం చూడం.. మతం చూడం... ఓటు వేసిన... వేయకున్నా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యం అన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాట మరో సారి నిరూపించారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో టీడీపీ మాజీ ఎమ్మెల్యే బీవీ జయనగేశ్వర్ రెడ్డి ఇంటి ముందు ఏళ్ల తరబడి రోడ్ లేకుండా ఉన్న దానికి నేడు వైసీపీ ప్రభుత్వంలో స్థానిక ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో 25 లక్షల రూపాయలతో రోడ్డు పనులు శ్రీకారం చుట్టారు. ఇది కదా ప్రజా ప్రభుత్వం అని నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. 27-10-2023 తేదీన ఎమ్మిగనూరు పట్టణంలో 27వ వార్డు నందు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ, పట్టణం లో అభివృద్ధి, సంక్షేమ పథకాలు సచివాలయం వ్యవస్థ ద్వారా అర్హత ఉన్న వారికి తప్పకుండా ప్రభుత్వం పథకాలు అందిరికి అందే విధంగా చేస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కమిషనర్, డిఈఈ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దసరా పండుగ సందర్భంగా 29.43 లక్షల ఆదాయమును చేకూర్చిన ఆర్టీసీ..

కర్నూలు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 27 విభారె న్యూస్.దసరా పండుగను తమ తమ సొంత ఊర్లకు వెళ్ళు ప్రయాణికుల సౌకర్యార్థం హైదరాబాదు, బెంగళూరు, విజయవాడ, తిరుపతి, నెల్లూరు, చెన్నై నగరాల నుండి కర్నూలుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కర్నూలు జిల్లా 13.10.2023 నుండి 23.10.2023 వరకు అదనంగా ప్రత్యేక బస్సులు నడపడం జరిగినది. మొత్తం 111 బస్సులతో 63,792 కిలోమీటర్లు నడిపి 29.43 లక్షల ఆదాయమును అర్జించడం జరిగినది. గత సంవత్సరంతో పోలిస్తే 49 బస్సులు అదనంగా నడిపి 15.6 లక్షల ఆదాయము అదనంగా అర్జించడం జరిగినది. ప్రతి కిలోమీటర్ కు రు.6.11 పైసలు సంపాదించడం జరిగినది. ఆక్యుపెన్సి రేషియోలో 8 పాయింట్లు ఎగబాకి, 80% ఆక్యుపెన్సి రేషియో సాధించడం జరిగినది. గత సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా 50% అదనపు చార్జీలు లేకుండా సాధారణ చార్జీలతోనే స్పెషల్ బస్సులు నడిపినప్పటికీ, సంస్థ బస్సులతో అభిమానంతో ప్రయాణించి, ఆదరించిన ప్రయాణిక దేవుళ్లకు, అదేవిధంగా సహకరించిన కార్మిక సోదరులకు, అసోసియేషన్ సభ్యులకు, సూపర్వైజర్లకు, సహచర అధికారులకు, పత్రికా ప్రతినిధులకు జిల్లా ప్రజా రవాణా అధికారి టేకి వెంకటరామం అభినందనలు తెలియజేశారు. తిరుగు ప్రయాణంలో కూడా ఆయారూట్లలో స్పెషల్ బస్సులు సాధన చార్జీలతో నడపబడినవి

## కర్ణాటక మద్యం స్వాధీనం

మంత్రాలయం , అక్టోబర్,27, (విభారే న్యూస్ ):ఆదోని కి చెందిన బోయ లక్ష్మి అనే మహిళ రెండు బాక్సుల్లో అక్రమంగా కర్ణాటక మద్యం ను తరలిస్తుండగా మాధవరం కూడలి లో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం మాధవరం ఎస్ఐ కిరణ్ తెలిపిన వివరాల మేరకు బోయ లక్ష్మి కర్ణాటక రాష్ట్రం గిల్లే సుగురు క్యాంప్ నుండి తీసుకొస్తున్న రెండు బాక్సుల్లో 192మద్యం( 90ఎంఎల్ )టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదుచేసి రిమాండ్ కు పంపినట్లు ఎస్ఐ తెలిపారు.



## వుల కట్టడికి నడుం బిగించిన మున్సిపల్ అధికారులు.



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 27 :- నంద్యాల పట్టణంలో రోడ్లపైన తిరుగు తున్న గోవులను సురక్షితంగా మున్సిపల్ టౌన్ హాల్ కు మునిసిపల్ సిబ్బంది తరలించడం జరిగింది. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు కమిషనర్ రవి చంద్రా రెడ్డి తెలిపారు. వాటి యజమానులకి గతంలో కూడా మైకు ద్వారా మీడియా ద్వారా సమాచారం ఇవ్వడం జరిగిందని కానీ ఇప్పటికీ ఆ గోవులను రోడ్లపైన వదిలేయడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని సమాచారంతో వాటిని శుక్రవారం మున్సిపల్ టౌన్ హాల్ కు తరలించడం జరిగిందన్నారు . ఆ గోవుల యజమానులు ఎవరైనా ఉంటే అక్కడ వెళ్లి వాటిని తీసుకువెళ్లి యజమాని స్థలంలోనే సంరక్షించుకోవాలని కోరారు. లేని ఎడల ఐటీడీఏ వారికి అప్పగించి ఆ గోవుల సంరక్షణను వారికి అప్పగించడం జరుగుతుందని హెచ్చరించారు


## ఈ నెల 29న ఓబీసీ కాంగ్రెస్ రాష్ట్ర స్థాయి సమావేశం.



కర్నూలు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 27 విభారె న్యూస్.ఓబిసి కాంగ్రెస్ రాష్ట్రస్థాయి సమావేశం ఈనెల 29వ తేదీ ఉదయం 10 గంటలకు గుంటూరు నగరం నందలి ఏటుకూరు మెయిన్ రోడ్డులో గల వివాహ కన్వెన్షన్ నందు జరుగునని కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కే బాబు రావు పత్రికా ప్రకటనలో తెలియజేశారు. బాబు రావు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఆధ్వర్యంలో కులగణన కచ్చితంగా జరగాలని రాయపూర్ లో, గత రెండు సిడబ్ల్యుసి సమావేశాల్లో ప్రస్తావించిన సందర్భంగా, సిడబ్ల్యుసి సభ్యులు యన్ రఘువీరా రెడ్డి కి సన్మాన కార్యక్రమం జరుగునని ఈ కార్యక్రమమునకు కెప్టెన్ అజయ్ సింగ్ యాదవ్ ముఖ్య అతిథులుగా విచ్చేయుచున్నారని ఈ కార్యక్రమమునకు ఓబీసీ రాష్ట్ర కోఆర్డినేటర్లు జాయింట్ కోఆర్డినేటర్లు జిల్లా, నగర చైర్మన్లు హాజరు కావలసిందిగా బాబు రావు ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

## మల్లిఖార్జున ఖర్గే కి హార్దిక శుభాకాంక్షలు.

**– జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కే బాబురావు.**



కర్నూలు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 27 విభారె న్యూస్.అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గౌరవనీయులు మల్లిఖార్జున ఖర్గే అధ్యక్షులుగా ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయనకు కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అభినందనలు తెలియ జేయుచున్నదని మల్లికార్జున ఖర్గే ఎంతో సమర్థుడైన సీనియర్ నాయకుడని ఆయన అధ్యక్షుడు అయిన తర్వాత పార్టీని విజయ పదంలో నడిపిస్తున్నాడని కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కే బాబు రావు శుక్రవారం పార్టీ కార్యాలయంలో విడుదల చేసిన ఒక పత్రిక ప్రకటనలో తెలియజేశారు.

## "స్వర్గధామం కు విరాళం"



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 27 :-నంద్యాల పట్టణానికి చెందిన మార్కెట్ ప్రసాద్ గత కొన్నేళ్లుగా పలు దేవాలయాలకు కూరగాయలు వితరణ చేస్తు న్నారు. అలాగే మదుమణి నర్సింగ్ ట్రస్టు వారు నిర్వ హిస్తున్న స్వర్గధాం కు మార్కెట్ ప్రసాద్ 30.వేల రూపాయలు మొదటి విడతగా గురువారం నాడు మదు మణి వారికి విరాళంగా అందజేశారు. మార్కెట్ ప్రసాద్‌ను బంధు వులు పలువురుఅభిమానులు అభినందనలు తెలిపారు . మార్కెట్ ప్రసాద్ మాట్లాడు తూ నాకు వచ్చిన ఆదాయం లో నేను పలు దేవాల యా లకు కూరగాయలు వితరణ చేస్తున్నాను.మరియు మదు మణి నర్సింగ్‌హోమ్‌వారు నిర్వహిస్తున్న స్వర్గధాంకునావంతు సహకారం అందించాల ని మనస్సు లో తలచింది వెంటనే గురువారం మొదటి విడత గా 30 వేల రూపాయలు ఇచ్చినట్లు తెలిపారు. ఇంకా దేవుని కార్యక్రమాలకు నా వంతు కృషి చేస్తానని తెలిపారు.

# సజ్జలగుడ్డం గ్రామాన్ని సందర్శించిన సిపిఐ నాయకులు..



కోసిగి, అక్టోబర్ 27 (విభారె న్యూస్) సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సజ్జలగుడ్డం గ్రామాన్ని సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ శాఖ కార్యదర్శి హెచ్ ముకప్పా ఆధ్వర్యంలో గ్రామ సమస్యల పైన సందర్శించడం జరిగింది ఈ సమావేశానికి సిపిఐ మండల కార్యదర్శి ఎం గోపాల్. మండల సహాయ కార్యదర్శి ఓంకార్ స్వామి. ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఎస్ రాజేంద్ర మాట్లాడుతూ ఈ గ్రామంలో అప్పట్లో ఉన్న టిడిపి గవర్నమెంట్ స్వర్గీయ నందమూరి తారక రామారావు ప్రభుత్వంలో కట్టిన గ్రామానికి సంబంధించిన త్రాగునీటి కోసం ఈ ట్యాంక్ నిర్మించడం జరిగింది 40 సంవత్సరాలు అయింది ఈ ట్యాంకు సంబంధించి నాలుగు పిల్లర్లతో సహా పూర్తిగా దెబ్బ తినడంతో పైకప్పులు కూడా హెచ్చులు ఊడిపోతున్నాయి ఈ ట్యాంకు ఎప్పుడు కులుతుందో అక్కడ స్థానికంగా నివాసం ఉంటున్న గ్రామ ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారు ఈ ట్యాంకు గ్రామ ప్రజలందరూ నీరు తాగుతున్నారు ఎప్పుడు క్లీన్ చేస్తారో తెలియడం లేదు ఈ ట్యాంకులో పురుగులు నీళ్లు అంత గలీజ్ ఉండడంతో స్థానిక గ్రామ ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు అందుకు కావున గ్రామానికి కొత్త త్రాగునీటి ట్యాంకులు నిర్మించి ప్రజలు ప్రాణాలు కాపాడాలని అదేవిధంగా స్థానికంగా ఎస్సీ కాలనీలో ఉన్న ప్రభుత్వ స్కూల్ దగ్గర ముందు మురికి నీరు ఉండడం వలన విద్యార్థులు దుర్వాసన దోమలు కాటికి విద్యార్థులకు మలేరియా డెంగ్యూ జ్వరాలు అనారోగ్యానికి గురి అవుతున్నారు అందుకు కావున పక్కనే ఉన్న డ్రైనేజ్ కాలువలో ద్వారా మురికి నీటిని తొలగించి వీధిలో ఉన్న డ్రైనేజీ కాలువలో పూడిక తొలగించి కాలువల పైన బ్లీచింగ్ పౌడర్ చల్లి పైన ఉన్న సమస్యల పైన సంబంధించిన అధికారులు స్పందించి గ్రామ ప్రజలకు సహకరించవలసిందిగా సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తుంది ఈ కార్యక్రమంలో స్థానికంగా కార్యకర్తలు వీరేష్ హనుమేష్ ముకప్ప స్థానిక గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## కోసిగిలో మోటార్ సైకిల్ చోరీ



కోసిగి,అక్టోబర్ 27(విభారె న్యూస్) మండల కేంద్రమైన కోసిగిలోని పంచాయతి కార్యలయం కు ఎదురుగ్గా కాపురం ఉంటున్న దలవాయి మాలికార్జున మోటారు సైకిల్ ను గుర్తు తెలియని దుండగులు శుక్రవారంనాడు తెల్లవారుజామున దొంగలించు కెళ్లారు. ఇంటి కాంఫౌండ్ లో పార్క్ చెన యమహా ఆర్ ఎక్స్ 100 బండిని దొంగలు దొంగలించు కెళ్లడం వాహన దారులను ఆందోళన కలిగిస్తుంది. ఈ మేరకు పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసినట్లు బాదితుడు తెలిపారు. కాగా గత కొద్దీ రోజులుగా కోసిగిలో జరుగుతున్న వరుస దొంగతనాలు ఆగడం లేదు.

## గొర్రెపోతేలు పై చిరుత పులి దాడిగొర్రె పోతేలు మృతి

**బాధితులు పిర్యాదు చేసినా పట్టించుకోని అటవీశాఖ అధికారులు**



కోసిగి,అక్టోబర్ 27 (విభారె న్యూస్) మండల కేంద్రమైన కోసిగి కి రెండు కిలోమీటర్ల దూరంలో నివాసం ఉంటున్న పీకలగట్టు నరసప్పుకు చెందిన గొర్రె పోటీలు పై చిరుతపులి దాడి చేసి సగం మేర తినడం జరిగింది. 20 వేల విలువగల గొర్రె పోటేలును శుక్రవారంనాడు తెల్లవారుజామున దాడి చేసి పక్కనే ఉన్న పొలంలో కి తీసుకెళ్లి సగం మే ర తినడం జరిగింది. ఉదయం లేచి చూసిన వెంటనే జరిగిన విషయం అటవీశాఖ అధికారులకు తెలుపగా నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారని బాధితుడు వాపోయియారు. ఒక రోజు ముందు అటవీశాఖ జిల్లా అధికారులు వచ్చి చిరుతపులలను బందించేందుకు కెమారాలు ఏర్పాటు చేసిన మరుసటి రోజునే చిరుతపులి గొర్రె పోటేల పై దాడి చేయడం చర్చనీయాంశంగా మారింది. అధికారులు స్పందించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు.

## ప్రియుడి కోసం.. కొడుకుకు కష్టాలు

గుంటూరు, అక్టోబరు 27, తన సరసాలకు అడ్డంగా ఉన్నాడనో.. లేకుంటే ఆ చిన్నారి తండ్రి పై కోపమో తెలియదు గానీ.. ఐదేళ్ల బాలుడ్ని తల్లి చిత్రహింసలు పెడుతోంది. నరకాన్ని చూపిస్తోంది. చేతులు వెనక్కి విరిచి.. తలను నీళ్ల బకెట్లో ముంచి.. శరీరాన్ని రంపంతో కోసి.. కాళ్లు, చేతులపై వాతలు పెట్టి నిత్యం చిత్రహింసలు పెడుతోంది. నవ మాసాలు మోసి కన్న బిడ్డను ఎవరైనా ఒక్క మాట అంటేనే తట్టుకోలేం. అటువంటిది కన్నతల్లి చిత్రహింసలు పెడితే.. దానిని ఏమనాలి? ఏమని వర్ణించాలి? పల్నాడు జిల్లా మాచర్లలో వెలుగు చూసింది ఈ విషాద ఘటన. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. పల్నాడు జిల్లా మాచర్ల కు చెందిన వ్యక్తికి.. పాతూరు కు చెందిన యువతి తో 2015లో వివాహం జరిగింది. వీరికి ఐదేళ్ల కుమారుడు ఉన్నాడు. భర్త నేవీలో ఉద్యోగం చేస్తున్నాడు. గతంలో ముంబై, కాకినాడ, గుజరాత్ లో పని చేసేవాడు. ప్రస్తుతం ఒడిస్సాలో విధులు నిర్వహిస్తున్నాడు. అయిత సోదరుడు అయ్యే వ్యక్తితో ఆమె వివాహేతర సంబంధం పెట్టుకుంది.

# లిక్కర్ స్కాం... డొంక కదిలేనా....

విజయవాడ, అక్టోబరు27, ఏపీలో భారీ లిక్కర్ స్కాం జరుగుతోదని బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి కొంతకాలంగా ఆరోపిస్తున్నారు. కేంద్ర పెద్దలకు ఫిర్యాదు చేశారు. ఓ సారి హోంమంత్రి అమిత్ షాకు..రెండు సార్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఫిర్యాదు చేశారు. క్షేత్ర స్థాయి పర్యటనల సమయంలో లిక్కర్ స్కాంపైనే దృ?ష్టి పెట్టారు. ఏపీ మద్యం వల్ల అనారోగ్యం పాలవుతున్నారని ఆస్పత్రులకు వెళ్లి పరామర్శించారు. డిజిటల్ పేమెంట్స్ తీసుకోకపోవడంపైనా దుకాణంలోకి వెళ్లి మరీ నిజం బయట పెట్టారు. జగన్ మోహన్ రెడ్డి అధికారం చేపట్టగానే మద్య నిషేధ లక్ష్యంతో నూతన మద్యం విధానం ప్రవేశపెట్టింది. ఏపీలో ప్రభుత్వమే మద్యం వ్యాపారంలోకి దిగింది. అప్పటికప్పుడు ప్రైవేటు షాపులన్నీ మూతపడ్డాయి. ప్రభుత్వ మద్యం దుకాణాలు వచ్చాయి. అయితే ప్రపంచవ్యాప్తంగా పేరున్న బ్రాండ్లేమీ అమ్మడం లేదు. పూర్తిగా కొత్త బ్రాండ్లు అమ్ముతున్నారు. డిజిటల్ పేమెంట్స్ నిన్నామొన్నటి వరకూ తీసుకోలేదు. మద్యం ధరలు రెండు వందల శాతానికిపైగా పెంచారు. దీని వల్ల తాగే వారు తగ్గుతారని ప్రభుత్వం చెప్పింది. మొదటి ఏడాది దుకాణాల సంఖ్యను తగ్గించారు. కానీ తర్వాత మళ్లీ వివిధ మద్యం మాల్స్, టూరిజం పేరుతో సాధారణ స్థితికి దుకాణాలు తెచ్చారు. కానీ ఏపీలో అమ్మే మద్యం మాత్రం బయట ఎక్కడా దొరకదు. ఫల్ సేల్ ఏపీ ఓన్లీ మద్యం మాత్రమే అమ్ముతారు. ఏపీలో మద్యం తయారు చేసే డిస్టిలరీస్ యాజమాన్య వివరాలను పురందేశ్వరి ప్రకటించారు. ఏపీ స్టేట్ బెవరేజెస్ కార్పోరేషన్‌లో వందకు పైగా కంపెనీలు రిజిస్టర్ అయ్యాయి. వీటిలో 16 కంపెనీల ద్వారానే 74 శాతం మద్యం సేకరణ జరుగుతుంది అని తెలిపారు. 100 కంపెనీలు ఉంటే.. 16 కంపెనీలకే ఎందుకు ప్రాధాన్యాత ఇస్తున్నారుని పురంధేశ్వరి ప్రకటించారు. అదాన్ డిస్టలరీస్ 2019లో హైదరాబాద్ సాగర్ సొసైటీ ప్లాట్ నెంబర్ 16 లో ప్రారంభించారు. ఈ అదాన్ కంపెనీకి రూ.1,160కోట్ల కేటాయింపు జరిగింది. చింతకాయల రాజేశ్, పుట్టా మహేశ్ కంపెనీల నుంచి కంపెనీలు లీజ్ కు తీసుకుని నడుపుతున్నారు. వీరిని బెదిరించి.. అదాన్ డిస్లరీస్ కంపెనీ సబ్ లీజ్‌కు తీసుకున్నారు. వారి నుంచి బలవంతంగా లాక్కుని బ్రాండ్‌లను తయారు చేస్తున్నారు' అని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి ఆరోపిస్తున్నారు. అదాన్ డిస్లరీస్ వెనుక వైసీపీ పార్లమెంటరీ నేత విజయసా యిరెడ్డి ఉన్నట్లు తమకు సమాచారం ఉందని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబా టి పురంధేశ్వరి ప్రకటించారు. రూ.1863కోట్ల మద్యం ఈ డిస్లరీస్ నుంచి సేకరణ జరుగుతుంది అని ఆరోపించారు. ఆదాన్ వెనుక ఎంపీ విజయసా యిరెడ్డి, ఎస్పీవై వెనుక ఎంపీ మిథున్ రెడ్డి ఉన్నారని పురంధేశ్వరి ప్రకటించారు. ఆదాన్, ఎస్పీ వై సంస్థల అడ్రస్ రెండూ హైదరాబాద్ ఒకే చిరునామా అని పత్రాలు బయట పెట్టారు. ఎంయస్ బయోటెక్ సంస్థ తరపున అమ్మిరెడ్డి జైపాల్ రెడ్డి సబ్ లీజుకు తీసుకుని మద్యం సరఫరా చేస్తున్నారు. యన్.కె. డిస్లరీస్ తరపున రూ.1966.66కోట్ల మద్యం సరఫరా చేశారు అని పురంధేశ్వరి ఆరోపించారు. గతంలో ఎప్పుడూ వీళ్లు తయారు చేసిన కంపెనీల పేర్లే మార్కెట్‌లో లేవని చెబుతున్నారు. ప్రకాశంజిల్లాలో పాల్ డిస్లరీస్‌కు రూ.931.32కోట్ల మద్యానికి ఆర్డర్ ఇచ్చారు. సీఎం అనుచరులు బెదిరించి.. ఈ కంపెనీ లాక్కుని నడుపుతున్నారు. బి.ఆర్.కె స్పిరిట్స్ రూ.1040 కోట్ల మద్యం సేకరణ జరిగింది. శర్వాణి బేవరేజెస్ ను చంద్రారెడ్డి నడుపుతుండగా రూ.426.60 కోట్ల మద్యం ఆర్డర్ ఇచ్చారు. బిడి.యస్.హెచ్ ఆగ్రో కు రూ.328 కోట్ల మద్యం ఆర్డర్ ఇచ్చారు. ఈ కంపెనీల పేర్లు, యజమానుల పేర్లు చెప్పాలని కోరినా ప్రభుత్వం స్పందించ లేదు అని దగ్గుబాటి పురంధేశ్వరి ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే తమ బాధ్యతగా మద్యం తయారీదారులు, వారి వెనుక ఉన్న వ్యక్తుల వివరాలు తామే ప్రజలకు తెలియజేస్తున్నామన్నారు. దశల వారీగా మద్యం నిషేధిస్తామన్న జగన్.. వారి అనుయాయులతో మద్యం తయారు చేసి పేదల ప్రాణాలతో ఆడుకుంటున్నారు అని మండిపడ్డారు. కేజీహెచ్ ఆస్పత్రికి వెళ్లినప్పుడు 39 మంది మద్యం వల్లే ఆస్పత్రిలో ఉన్నారని తేలిందన్నారు. ఏపీలో అటువంటి పరిస్థితి లేదని వైసీపీ నాయకులు నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారన్నారు. మరి వైద్యులు చెబుతున్న అంశాలపై ప్రభుత్వం స్పందించదా అని దగ్గబాటి పురంధేశ్వరి నిలదీశారు. రూ.56వేల కోట్ల ఆదాయం మీకు వస్తుంటే రూ.20వేల కోట్ల ఆదాయం ప్రభుత్వం చెబుతుంది అని ఆరోపించారు. అని దగ్గుబాటి పురంధేశ్వరి నిలదీశారు. ఫైవ్ స్టార్ హోటల్స్‌కే మద్యం పరిమితం చేస్తానని చెప్పిన జగన్ కానీ అప్పు కోసం మద్యపాన నిషేధం ఉండదని...మార్పులు ఉండవని అగ్రిమెంట్‌లో జగన్ సంతకం చేసింది వాస్తవం కాదా అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే పురందేశ్వరి ఆధారాలతో సహా కేంద్రానికి ఫిర్యాదు చేశారు. ఈ అంశంపై బీజేపీ హైకమాండ్ ఏమి ఆలోచిస్తుందో స్పష్ట లేదు కానీ.. ప్రభుత్వంపై పురందేశ్వరి పోరాటంలో వెనక్కి తగ్గవద్దన్న సంకేతాలు మాత్రం ఇచ్చారు. అందుకే ఆమె రోజు రోజుకు ఆరోపణల డోసు పెంచుకుంటూ పోతున్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థలు ఈ ఆరోపణలపై దృష్టి పెట్టాయో లేదో స్పష్టత లేదు. ఏపీ బీజేపీ అధ్యక్షురాలి అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇస్తారు. ఆమె దర్యాప్తు చేయమని అడిగితే.. ఖచ్చితంగా పరిశీలన చేస్తారు. అయితే సరైన సమయం చూసి చర్యలు తీసుకుంటారని అంచనా వేస్తున్నారు.

## నత్తలు..మహా డేంజర్

విజయవాడ, అక్టోబరు 27, నత్తలు , వీటిని వివిధ దేశాల్లో వివిధ రకాలుగా పెంచుతుంటారు. చైనా వంటి దేశాల్లో తింటారు. అయితే, ఇవి పంట నాశనానికి కూడా కారణమవుతాయి. అలాంటి థాయ్ లాండ్ నత్తలను భారత్ లో నిషేధించగా వాటిని ఓ వ్యక్తి పెంచుతున్న ఘటన ఏపీ కృష్ణా జిల్లాలోని ఉయ్యూరులో జరిగింది. విశ్వశాంతి విద్యా సంస్థల ఛైర్మన్ రెండో కుమారుడు మాదల చంద్రశేఖర్, నిషేధిత థాయ్ లాండ్ నత్తలను కాటూరు రోడ్డు విద్యా సంస్థ ప్రాంగణంలోనే పెంచుతున్నాడు. వాటి కోసం ప్రత్యేకంగా ట్యాంకులు కట్టించి పెంపకాన్ని చేపట్టాడు. మాదల చంద్రశేఖర్ నిషేధిత నత్తలను పెంచడమే కాకుండా, ఆ విధానాన్ని యూట్యూబ్ వీడియో చేసి ఆన్ లైన్ లో పోస్ట్ చేశాడు. ఈ వీడియోకు మంచి వ్యూస్ రాగా, దీన్ని చూసిన జీవశాస్త్ర నిపుణులు సంబంధిత శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో జీవ జాతుల నియంత్రణ రక్షిత విభాగం అధికారులు విశ్వశాంతి ప్రాంగణంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. అక్కడి ట్యాంకులను పరిశీలించారు. నత్తలు బ్యాన్ చేయబడిన థాయ్ లాండ్ కు చెందినవని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నత్తలు చాలా ప్రమాదకరమని అధికారులు చెబుతున్నారు. ఈ ట్యాంకుల నుంచి ఒక్క నత్త బయటకు వచ్చినా, అది 50 సెంట్ల స్థలాన్ని నాశనం చేయగలదని అంటున్నారు.



అవి పెట్టే గుడ్ల వల్ల మరింతగా వ్యాపించి, ముప్పు ఇంకా పెరుగుతుందని అధికారులు చెబుతున్నారు. విద్యా సంస్థల్లో ప్రమాదకర నత్తల పెంపకంపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. వీటిని తీసుకొచ్చిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిపారు. నత్తలను ఎలా తీసుకొచ్చారు.?, జలమార్గంలో తెచ్చారా.?, విమానంలో తరలించారా.? అసలు నిషేధిత నత్తలను ఇక్కడ ఎందుకు పెంచుతున్నారు.?, వీటిని ఇంకా ఎక్కడికి ఎక్స్ పోర్ట్ చేయాలని చూస్తున్నారు.? వంటి అంశాలపై అదుపులోకి తీసుకున్న వ్యక్తిని ప్రశ్నిస్తున్నారు. థాయ్ లాండ్ లో కొనుగోలు చేసినట్లుగా బిల్లులు చూపించాలని కోరగా, అతని నుంచి సరైన సమాధానం రాలేదని అధికారులు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి మరింత లోతుగా విచారిస్తున్నట్లు పేర్కొన్నారు. మిడతల దండు, ఈ పేరు చెబితే రైతులందరికీ వణుకు పుడుతుంది. కరోనా తర్వాత మూకుమ్మడి దాడి చేసి అనేక పంటలు నాశనం కావడానికి కారణమయ్యాయి. మిడతల దండు దాడితో ఎకరాల్లో పంటలు నష్టం వాటిల్లే విధానాన్ని ఓ తెలుగు సినిమాలోనూ చూపించారు. ఇప్పుడు నిషేధిత నత్తలను ఇలా పెంచడంపై అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వీటిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## సరికొత్త రాజకీయంతో జనసేనాని



గుంటూరు, అక్టోబరు 27, (న్యూస్ పల్స్) రాజకీయ విమర్శలు ఏ స్థాయికి దిగజారుతున్నాయో అందరికీ తెలిసిందే. రాజకీయాలంటే అన్ని రంగాలకు చెందిన వ్యక్తులు ఉంటారు. వివిధ కులాలు, మతాల సమాహారం కూడా. మహిళలు సైతం రాజకీయాల్లో రాణిస్తున్నారురాజకీయాల్లో ఔన్నత్యం అవసరం. ప్రత్యర్థి పార్టీలను,నేతలను సైద్ధాంతిక పరంగా విభేదించవచ్చు కానీ..వ్యక్తిగతంగా ఉండకూడదు. అయితే ఇదంతా గతం. ప్రస్తుతం రాజకీయాల్లో ప్రత్యర్థి అన్నమాట పక్కకు పోయింది. శత్రువు కంటే మించి అన్న భావన నెలకొంది. పగ,ప్రతీకార రాజకీయాలతో సమాజాన్ని కలుషితం చేస్తున్నారు. అధినాయకత్వాలే అటువంటి పరిస్థితిని కల్పిస్తున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లోపవన్ కళ్యాణ్ బాధ్యతాయుతమైన వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లో ఔన్నత్యం పాటిద్దామని సొంత పార్టీ శ్రేణులకు సూచించారు. ఇటీవల రాజకీయ విమర్శలు ఏ స్థాయికి దిగజారుతున్నాయో అందరికీ తెలిసిందే. రాజకీయాలంటే అన్ని రంగాలకు చెందిన వ్యక్తులు ఉంటారు. వివిధ కులాలు, మతాల సమాహారం కూడా. మహిళలు సైతం రాజకీయాల్లో రాణిస్తున్నారు. ఈ తరుణంలో రాజకీయ విమర్శలు.. వ్యక్తిగత దాడులుగా మారుతున్నాయి. ఎదుటి మనిషిని పలుచన చేసేలా.. ఆత్మాభిమానాన్ని దెబ్బ కొట్టేలా.. వారి వృత్తిని అగౌరవపరిచేలా వ్యాఖ్యలు సాగుతున్నాయి. ఎదుటి మనిషి మనోభావాలు దెబ్బతింటున్నాయి. సమాజంపై దుష్పరిణామాలు చూపుతున్నాయి. ఒక విధంగా చెప్పాలంటే ఆరోగ్యకర రాజకీయ వాతావరణానికి పెను విఘాతంగా మారాయి. అయితే ఇటువంటి వ్యాఖ్యలకు ఏపీ రాజకీయాల్లో తొలి భాధితుడు పవన్ కళ్యాణ్. పార్టీ ఆవిర్భావం నుంచి ఏపీ శ్రేయస్సు కోసం ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు, వేస్తున్న అడుగులతో రాజకీయ ప్రత్యర్థులకు టార్గెట్ అవుతున్నారు. ఆయన వ్యక్తిగత జీవితంపై మాట్లాడని వైసీపీ నేత లేరు. ఆయన సినిమా జీవితంపై కూడా అవాకులు చవాకులు పేలుతున్నారు. తన వ్యక్తిగత జీవితం పై మాట్లాడవద్దని చాలా సందర్భాల్లో పవన్ కళ్యాణ్ కోరుతూ వచ్చారు. కానీ సాక్షాత్ సీఎం జగనే పవన్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ వస్తున్నారు. అయితే విసిగి వేశారి పోయిన పవన్ తాను వ్యక్తిగతంగా మాట్లాడనని.. విధానపరంగా మాట్లాడు తానని.. ప్రభుత్వ వైఫల్యాలపై మాత్రమే కామెంట్స్ చేస్తానని తేల్చి చెప్పారు. అప్పటినుంచి వైసీపీ నేతలు రెచ్చగొట్టే ప్రయత్నం చేసినా.. ఎప్పుడు శృతిమించి మాట్లాడలేదు. ఇప్పుడు పార్టీ శ్రేణులకు సైతం ఇదే విషయంపై స్పష్టతనిచ్చారు. జనసేన అధికార ప్రతినిధులతో పవన్ స్పష్టమైన సూచన లు చేశారు. సమాజంపై బాధ్యతగా వ్యవహరిస్తూ పార్టీ వాయిస్ను వినిపించాలని పిలుపునిచ్చారు మాట్లాడేట ప్పుడు ఒకటికి రెండుసార్లు ఆలోచించుకోవాలని సూచించారు.

## 440 మండలాల్లో మైనస్ వర్షపాతం



విజయవాడ, అక్టోబరు 27,ాష్ట్రంలో కరువు తీవ్ర రూపం దాల్చింది. ఖరీఫ్ పంటలకు అక్టోబర్‌లో కురిసే వర్షాలు కీలకం కాగా, సరిగ్గా ఇప్పుడే రాష్ట్ర వ్యాప్తంగా వర్షాభావం తిష్టవేసింది. ఈ నెల 1 నుంచి 27 వరకు పడాల్సిన సాధారణ వర్షంలో ఏకంగా 89 శాతం తక్కువ వర్షం నమోదైంది. అన్ని జిల్లాలూ అత్యల్పవర్షం కేటగిరిలో మగ్గుతున్నాయి. నైరుతి రుతుపవనాల నిష్క్రమణ, ఈశాన్య రుతుపవనాల ఆగమనం తరుణంలో సాధారణంగా వానలు కురుస్తాయి. అక్టోబర్, నవంబర్ నెలల్లో బంగాళాఖాతంలో తుపాన్లు ఏర్పడతాయి. కానీ ఈ మారు చినుకు పడకపోవడం రైతులను ఆందోళనకు గురి చేస్తోంది. అసలే ఖరీఫ్ సీజన్ మొదటి నుంచీ వర్షాభావం నెలకొంది. దాంతో లక్షల ఎకరాల్లో పంటలు సాగు కాలేదు. సాగైన పంటలకు రక్షక తడులు ఖర్చుతో కూడుకున్నాయి. ఈ సమయం లోనైనా వానలు పడతాయని, వేసిన పంటలకు ఊపిరి పోస్తాయని ఆశగా ఎదురు చూస్తుండగా, ఇప్పుడు కూడా అన్నదాతలకు నిరాశే ఎదురైందిఅక్టోబర్ 1 నుంచి ఇప్పటి వరకు నార్మల్ వర్షం 126.9 మిల్లీమీటర్లకు గాను కేవలం 13.7 మిమీ కురిసింది. ప్రాంతాలవారీగా చూస్తే కోస్తాలో 88 శాతం, రాయలసీమలో 90 శాతం మేర లోటు వర్షపాతం నమోదైంది. కర్నూలులో 99 శాతం తక్కువ వర్షం కురిసింది. రాష్ట్రంలో ఇదే కనిష్ట వర్షపాతం. అంటే ఈ 24 రోజుల్లో కర్నూలు జిల్లాలో అస్సలు చినుకు పడనట్లే లెక్క. ఆ తర్వాత నెల్లూరులో 98 శాతం తక్కువ వర్షం కురిసింది. ఇక్కడ కూడా అదే పరిస్థితి. చిత్తూరులో 66 శాతం తక్కువ వర్షం పడింది. అన్ని జిల్లాల్లోకెల్ల ఉన్నంతలో మెరుగైన జిల్లా ఇదే. వర్షపు లోటు 90 శాతం కంటే ఎక్కువ ఉన్న జిల్లాలు శ్రీకాకుళం, విజయనగరం, కోనసీమ, కాకినాడ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఎన్‌టిఆర్, గుంటూరు, అనంతపురం, అన్నమయ్య, నంద్యాల, వైఎస్‌ఆర్, శ్రీసత్యసాయి. ఖరీఫ్ మొదటి నుంచీ చూసినట్లయితే జూన్ 1 నుంచి అక్టోబర్ 24 మధ్య నార్మల్ వర్షం 719.6 మిమీ పడాల్సి ఉండగా 504 మిమీ పడింది. లోటు 29.8 శాతం. ఏకంగా 18 జిల్లాల్లో తక్కువ వర్షం నమోదైంది. కేవలం 8 జిల్లాల్లోనే సాధారణ వర్షం పడింది. రాష్ట్రంలో అర్బన్, రూరల్ కలుపుకొని 669 మండలాలుండగా మంగళవారం సాయంత్రానికి 440 మండలాల్లో మైనస్ వర్షం నమోదైంది. మరీ 32 మండలాల్లో దుర్భిక్షం నెలకొంది. అక్టోబర్‌లో తీవ్ర వర్షాభావం నెలకొనడంతో ఖరీఫ్ పంటలు ఎండుతున్నాయని, భూగర్భజలాలు లోతుల్లోకి పోతున్నాయని, విద్యుత్ కోతలు పంటలను సర్వనాశనం చేస్తున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు.

## వలసలతో ఆర్థిక ఇబ్బందులు

**వలసలు పోకుండా నివారణ చర్యలు**

కౌతాళం,మండలం లోని గ్రామ ప్రజలు వలసలతో అనేక కుటుంబాలు విచ్ఛిన్నమవుతాయని పిల్లల చదువులు దూరమవుతారని వలసలు పోకుండా నివారణ చర్యలు చేపడుతున్నామని పిడి అమర్నాథ్ ఎంపీడీవో సుబ్బరాజు గ్రామ సర్పంచ్ పాల్ దినకర్ పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ లో రామలింగేశ్వర స్వామి గుడి దగ్గర గ్రామ ప్రజలతో వలసల నివారణపై ప్రజలతో ముఖా -ముఖి నిర్వహించారు. వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద పనిచేయుచున్న సిబ్బంది తో నవంబర్ 1 వ తేదీ నుండి ప్రతి గ్రామంలో 50 మంది వేతన దారులకు తగ్గకుండా పనులు నివారణ చర్యలు భాగంగా చేపడుతామని పళ్ల మొక్కలతో పాటు ఆసక్తి కలిగిన రైతులకు మునగ మొక్కల పెంపకంపై అవగాహన పెంచటం తక్కువ వర్షా భావ ప్రాంతం అయినందున ఫారం పాండ్స్ లను వీలైనంత వరకు చేయించటం త్వరగా పూర్తి చేయించుట 6) కమ్యూనిటీ సోక్ పిట్స్ లను గుర్తించుట తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించరు.

## నియోజకవర్గం విస్తృత స్థాయి కి అన్ని మండలాలు నాయుకులకు పిలుపునిస్తున్న బస్సుల దాడ్డి ఈరన్న




పెద్దకడబూరు అక్టోబరు 27 ( విభారె న్యూస్) పెద్దకడబూరు మండలం తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ బస్సుల దొడ్డి ఈరన్న మాట్లాడుతూ పెద్దకడబూరు మండలం ఓం నగర్ ఆశ్రమము దగ్గర రేపు అనగా శనివారం ఉదయం 9: గంటలకు మంత్రాలయం నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రైతులఅధికార ప్రతినిదినరవరమాకాంత్ రెడ్డి అధ్వర్యం లో ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా మంత్రాలయం నియోజకవర్గం బాధ్యులు పాలకుర్తి తిక్కారెడ్డి బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారంటీ, కుటుంబ సాధికార సభ్యులు నియామకపై, ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమం పై, టెలిగ్రామ్ బాట్ యాప్ పై ఈ విస్తృత సాయి సమావేశంలో చర్చించుకోవడం జరుగుతుంది కావున మంత్రాలయం నియోజకవర్గం లోని నాలుగు మండలాలు అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు క్లస్టర్ ఇన్చార్జులు, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ ఇన్చార్జిలు తప్పకుండా హాజరు కావాలని తెలియ చేశారు

## కౌతాళం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి


### ఎల్ ఎల్ సి కెనాల్ నీళ్లు డిసెంబర్ ఆఖరి వరకు ఇవ్వాలి




కౌతాళం అక్టోబరు 27 (విభారె న్యూస్) కౌతాళం మండలంలోని సిపిఎం పార్టీగా ఆటో జాతను సిపిఎం పార్టీ జిల్లా వర్గ సభ్యులు కే వెంకటేశులు ఆటో జాతను ప్రారంభించినారు. జరిగిన సమావేశంలో నమేలిగిరి ఈరన్న అధ్యక్షత వహించినారు. ఈ జరిగిన సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వెంకటేశులు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే మల్లయ్య మాట్లాడుతూ మండలంలో కరువు ఛాయలు అలుముకున్నాయి ఎల్ ఎల్ సి నీళ్లు చివరి ఆయకట్టుకు అందడం లేదు. అధికారులు నవంబర్ 25 కే బంద్ చేస్తామంటున్నారు. నీళ్లు బంద్ అయితే వర్షాలు లేక కరువు వలసలు అధికమవుతాయి. ఎల్ ఎల్ సి నీళ్ళు డిసెంబర్ ఆఖరి వరకు ఇవ్వాలి. కరువు వలసలు నివారించడానికి తుంగభద్ర నదిపై వరద కాలువ వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు ఉల్లిగయ్య, వెంకటేశులు వీరేష్, సత్యప్ప, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు వీరేష్, కెవిపిఎస్ మండల కార్యదర్శి మారయ్య తాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఎఆర్ పోలీసుల ఆధ్వర్యంలో 5 కె రన్






కర్నూలు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 27 విభారె న్యూస్. హైదరాబాదులో ఏర్పాటు చేయబడిన సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమి 75 వసంతాలను పూర్తి చేసుకున్నది. ఈ సంధర్బాన్ని పురస్కరించుకొని కర్నూలు జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఐపియస్ ఆధ్వర్యంలో ఎఆర్ పోలీస్ సిబ్బంది జిల్లా పోలీసు కార్యాలయంలోని పరేడ్ మైదానంలో శుక్రవారం 5 కె రన్ నిర్వహించారు. పోలీసులు ఆరోగ్యంగా, శారీరకంగా బలంగా ఉన్నప్పుడే ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తారనే ఉద్దేశంతో 5 కె రన్ నిర్వహించామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎఆర్ అడిషనల్ ఎస్పీ జి. నాగబాబు, ఎఆర్ డిఎస్పీ ఇలియాజ్ భాషా, ఆర్ ఐలు పోతల రాజు వియస్ రమణ, ఎ ఆర్ ఆర్ ఎస్సైలు, ఎ ఆర్ ఎస్సైలు , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. విషయం. భారతదేశ హోం మినిస్టర్ గౌరవ అమిత్ షా నేషనల్ పోలీసు అకాడమీ ఉత్సవాలలో వర్చువల్ విధానంలో ప్రసంగించా రు. దేశం యొక్క కీర్తి ప్రతిష్టలు, ప్రజాసేవ కు అంకితమయ్యే విధంగా ఉన్నతమైన వ్యక్తిత్వాలు కలిగిన అధికారులను తీర్చిదిద్దడానికి కారణం అయినటువంటి హైదరాబాద్ సర్దార్ వల్లభాయ్ పటేల్ పోలీస్ అకాడమీ లో శిక్షణ ఇచ్చిన పోలీసు అధికారులకు హోం మినిస్టర్ అమిత్ షా అభినందనలు తెలిపారు.

# రోడ్డుకి ఇరువైపులా డ్రైనేజీలు లేక ప్రధాన రహదారిపై మురుగు నీరు ప్రవహిస్తూ కంపు కొడుతున్న పట్టించుకునే నాధుడు లేడు







గోనిగండ్ల అక్టోబర్ 27 విభారె న్యూస్ ప్రతినిధి:-× కేంద్రమైన గోనెగండ్లలో ఎమ్మిగనూరు కి వెళ్లే ప్రధాన రహదారి లో రోడ్డుకిరువైపులా డ్రైనేజీ లేక మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తూ ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తుందిని రోడ్డు పార్కింగ్ ప్లేస్ లపై కిరాణా షాపులు ,చికెన్ బంకులు దుకాణాలు వేసుకొని ట్రాఫిక్ అంతరాయం కలిగేలా ఆర్ అండ్ బి స్థలాల ఆక్రమణ జరుగుతుందిని ఆర్ అండ్ బి స్థలాలు కొనడం అమ్మడం జరుగుతుందని ఎవరు అనుమతులు లేకుండా దుకాణాలు నిర్మిస్తున్నారని వాటిని అమ్మే సాహసం కూడా చేస్తున్నారని రోడ్డుకి అక్రమంగా కట్టడాలను కట్టడం వలన రోడ్డు కంటే ఎత్తుగా మట్టి వేయడం వలన వర్షపు నీరు ప్రధాన రహదారి పైన నిల్వ ఉండటంతో రోడ్డు గుంతల మయంగా మారి రోడ్డుకి ఇరువైపులా మట్టి వేయడం వలన ద్విచక్ర వాహనదారులు వారి వాహనాలు రోడ్డుపైన నిలిపి వ్యాపారం చేసుకుంటున్నారు. ఇలా ద్విచక్ర వాహనదారులు రోడ్లపై ఆపడం వలన వచ్చి పోయే పాదాచారులకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది అని ఇతర వాహనాలకు రాకపోకులకు అంతరాయం కలుగుతుందని ఇవే కాకుండా హై స్కూల్ కు అనుకొని చాలా బంకులు ఏర్పాటు చేసుకున్నారని బంకులకు రెంటు డబ్బులు ఎవరు చెల్లిస్తున్నారు ఎవరు తీసుకుంటున్నారు తెలియదు. క్రమంగా అమ్ముకోవడం మూడు లక్షలకు ఐదు లక్షలకు విక్రయిస్తున్నారని అధికారులు ఆలోచించాలని దీనిపై గోనెగండ్లలో జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అర్జీలు ఇచ్చిన ఇంతవరకు ఎటువంటి స్పందన లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఎంతోమంది ఎన్నో రకాలుగా చెప్తున్నా అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానిక ప్రజలు అనుకుంటున్నారు. రహదారులు, భవనాలు శాఖ , పంచాయతీ అధికారులు వెంటనే ఇక్కడ పరిస్థితి పరీక్షించి విచారణ చేసి ప్రధాన రహదారికి ఇరువైపులా, గ్రామంలోని గంజిల్లా క్రాస్ నుండి ప్రాజెక్టు వరకు డ్రైనేజీ నిర్మించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు. ఆర్ అండ్ బి,అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి, కోడుమూరు డివిజన్ జె ఈ లక్ష్మీనారాయణ.

## ఛలో గుంటూరు దూదేకుల ముస్లిం సింహగర్జన పోస్టర్ ఆవిష్కరణ..

**- 20లక్షలకు పైగా జనాభా కల్గిన చట్ట సభల్లో కనిపించని స్థానం.**


గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న దృశ్యం.

ఎమ్మిగనూరు అక్టోబర్ 27 విభారె న్యూస్. నూర్ బాషా దూదేకుల ముస్లిం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 29 న గుంటూరు పొన్నూరు రోడ్ లోని ఆంధ్ర ముస్లిం కాలేజీలో నిర్వహించనున్న ఛలో గుంటూరు నూర్ బాషా, దూదేకుల ముస్లిం సింహగర్జన పోస్టర్ లను పట్టణంలోని స్థానిక రిజిస్టర్ కార్యాలయం వద్ద శుక్రవారం గౌరవ అధ్యక్షుడు చాంద్ పీర, కన్వీనర్ లుక్మాన్, సంఘం నాయకులు రాజాచాంద్ ల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 20 లక్షల మందికి పైగా దూదేకులస్తులు వున్నప్పటికీ చట్ట సభలో ప్రాధాన్యతను కల్పించకపోవడం దారుణమన్నారు. గుంటూరులో జరిగే దూదేకుల ముస్లిం సింహగర్జన కార్యక్రమానికి నందవరం,గోనెగండ్ల, ఎమ్మిగనూరు మండలాల నుంచి పెద్దఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. వాహనాలు పట్టణంలోని మునిసిపల్ కార్యాలయం వద్ద నుండి శనివారం సాయంత్రం బయలుదేరుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఎవిఎఫ్ జిల్లా కార్యదర్శి ఖాజా, పెద్దకడుబూరు మండల అధ్యక్షుడు పక్కిరప్ప, దస్తగిరి, బాబు, సుభాన్, నబి, సలీం తదితరులు పాల్గొన్నారు.

## శుక్రవారం ను పురస్కరించుకొని శ్రీ సుంకులమ్మ అవ్వ కు ప్రత్యేక పూజలు.



ఎమ్మిగనూరు అక్టోబర్ 27 విభారె న్యూస్. పట్టణం లోని మెయిన్ బజార్ లో వెలిసిన శ్రీ సుంకులమ్మ అవ్వ దేవాలయంలో శుక్రవారం ను పురస్కరించుకొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రాతః కాలంలోనే అమ్మవారికి అభిషేకం, అర్చన, నిమ్మకాయల మాల, అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా మంగళహారతి నిర్వహించారు. అమ్మ వారిని దర్శించు కోవడానికి భక్తులు విరివిగా పాల్గొన్నారు. ఆడవారు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. తదుపరి భక్తులు తీర్థప్రసాదాలను స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులై నారు. పై పూజా కార్యక్రమాలు అన్నియు ఆలయ పూజారులు నాగరాజు దంపతులు నిర్వహించారు.

## శనివారం పౌర్ణమి సందర్భంగా శ్రీ సత్య నారాయణ స్వామి వ్రతం.



కర్నూలు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 27 విభారె న్యూస్. 28-10-2023 శనివారం అశ్వయుజ పౌర్ణమి సందర్బంగా సూర్య నారాయణ దేవాలయం నందు శ్రీ రమా సహిత శ్రీ సత్య నారాయణ వ్రతం జరుగుతుంది. కావున భక్తులు ఈ వ్రతం లో పాల్గొని భగవంతుని కృప కు పాత్రులు కాగలరు..వ్రతం ప్రధానముగా -750/-వ్రత సంకల్పం -116/-గమనిక - ప్రధానముగా వ్రతం చేయదలచినవారు దయచేసి ఉదయం 9:45 గంటలకు దేవాలయం లో ఉండగలరు..సంప్రదించవల సిన నెంబర్ - శ్రీధర్ శర్మ - 7995202082దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబరు:8896123777

## ప్రతి రోజూ శారీరక వ్యాయామం తప్పనిసరి

### జిల్లా అడిషనల్ ఎస్పీ జి .వెంకట రాముడు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 27 :- సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమి 75వ వార్షికోత్సవం సందర్భంగా ఈ స్వీయ-వేగ కార్యక్రమం రూపొందించబడింది. ఈ కార్యాక్రమంలో బాగంగా 5కె ఎమ్ పరుగు పందెం కార్యక్రమం నంద్యాల గవర్నమెంట్ కళాశాల నుండి ప్రారంభమై పొగాకు కంపెనీ మీదుగా ఎల్ కె ఆర్ ఫంక్షన్ హాల్ వరకు,అక్కడినుండి తిరిగి మళ్ళీ గవర్నమెంట్ కాలేజీ గ్రౌండ్ వద్దకు చేరుకోవలసినదిగా తెలిపారు ఈ పరుగు పందెంలో నంద్యాల జిల్లా పోలీసులు,మహిళా కార్యదర్శులు , ఇతర ప్రజలు పాల్గొన్నారు . ఈ కార్యాక్రమంలో పాల్గొన్న వారికి మొదటి స్థానానికి 1500/- ,రెండవ స్థానానికి 1000/- ,మూడవ స్థానానికి 500/- పోలీసు అదికారులు పారితోషకంగా ఇవ్వడం జరిగింది. పోలీసు మెన్ లలో మొదటి స్థానం వేణుగోపాల్ ,రెండవ స్థానం జె. సుధాకర్ ,మూడవ స్థానం బి .సుదర్శన్ లకు దక్కింది పోలీసు విమెన్ మొదటి స్థానం ఎస్ .ఖజాబి ,రెండవ స్థానం సభీన ,మూడవ స్థానం పద్మావతి లకు దక్కింది ఇతర ప్రజలలో మొదటి స్థానం వి. కిషోర్,రెండవ స్థానం వెంకట సునిల్ ,మూడవ స్థానం కె. నాని లకు దక్కింది. ఈ సంధర్భంగా నంద్యాల జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి. వెంకట రాముడు మాట్లాడుతూ ఈ పరుగు పందెంలో పాల్గొనిన వారందరు 5కె చివరి వరకు తమ పరుగును ముగించడం చాలా సంతోషించవలసిన విషయమని,ఫిజికల్ ఫిట్నెస్ అన్నది ప్రతివొక్కరు కలిగిఉంది ఆరోగ్యంగా ఉండాలని ,ఎంత సంపద ఉన్న ఆరోగ్యం ఉంటే అన్నీ ఉన్నట్లే అని తెలియజేశారు. ఈ సంధర్భంగా ఎ ఆర్ అడిషనల్ ఎస్పీ చంద్రబాబు గారు మాట్లాడుతూ మనకు ఎన్ని ఉద్యోగాలు,ఎన్నో పనులు ఉన్న ప్రతిరోజూ శారీరక వ్యాయామం తప్పనిసరిగా చేయాలని అప్పుడే ఆరోగ్యంగా ఉంటామని,క్రమం తప్పకుండా ఆహారం తీసుకోవాలని ,మీరు ఆరోగ్యంగా ఉంటూ మీ జీవితాన్ని కొనసాగించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్,మరియు ఎఆర్ అడిషనల్ ఎస్పీ తో పాటు ఎ ఆర్ డిఎస్పి రంగముని గారు , నంద్యాల టౌన్ సీఐ లు ప్రభాకర్ రెడ్డి , నరసింహులు,రవీంద్ర,దస్తగిరి బాబు,రామకృష్ణ, వెంకటేశ్వరరావు మరియు ఆర్ ఐలు సుధాకర్,మంజునాధ్ గారు నంద్యాల టౌన్ ఎస్ ఐలు మరియు ఆర్ ఎస్ ఐలు పాల్గొన్నారు.

# వైద్య సేవలు సద్వినియోగం చేసుకోండి డాక్టర్ అంకి రెడ్డి హెల్త్ ఆఫీసర్



విభారె న్యూస్ నంద్యాలమా ప్రతినిధిఅక్టోబర్ 27 :-జగనన్న ఆరోగ్యసురక్ష లో మెరుగైన వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకి రెడ్డి పెర్కొన్నారు శుక్రవారం వైయస్ ఆర్ నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ వద్ద నందమూరి నగర్ ఇన్ చార్జ్ యూసప్ ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకి రెడ్డి పరిశీలించారు తొలుత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్ స్పాట్ రిజిస్ట్రేషన్, కేస్ షీట్ కౌంటర్, ల్యాబ్ టెస్టింగ్ కౌంటర్, మందులు పంపిణీ కౌంటర్లను పరిశీలించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరాతీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. పేదల ఆరోగ్యానికి భద్రత కల్పించిసంపూర్ణ ఆరోగ్యంతో ప్రజలకు ఆనందం అందించాలనే గొప్పసంకల్పంతోజగనన్నఆరోగ్యసురక్ష కార్యక్ర మాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారన్నారు .. సురక్ష కార్యక్రమంలో కుటుంబ సభ్యులకు అవసరమైన ఏడు రకాల వైద్య పరీక్షలు చేసి,వారి ఆరోగ్య సమస్యలను ముందు గానే గుర్తించి ఒక్కరూపాయిఖర్చులేకుండా వైద్యసేవలు,మందులు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మాన్నిపేదలందరూసద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్. శానిటేషన్ సూపరైజర్ లక్ష్మినారాయణ. శివ ప్రసాద్ రెడ్డి . పలువురు డాక్టర్లు. 37వార్డు సచివాలయ పరిపాలన అధికారి వెంకట సుధాకర్. సచివాలయ హెల్త్ సెక్రటరీలు . ఆశా వర్కర్లు. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**